ఆరు నెలలైనా అందని బెనిఫిట్స్

- ఎదురుచూస్తున్న అంగన్‌వాడీ రిటైర్డ్ టీచర్లు, హెల్పర్లు
- ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వేడుకోలు

పెగడపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసిన టీచర్లు, హెల్పర్లు 65 ఏళ్లు నిండిన వారు ఉద్యోగ విరమణ చేసి ఆరు నెలలైంది. ఇంతవరకు వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద అంగన్‌వాడి టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష చొప్పున ఇస్తామని ప్రకటించింది. అలాగే వృద్ధులకు ఇచ్చే పింఛన్ కూడా వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. జిల్లావ్యాప్తంగా 65 ఏళ్లు దాటిన టీచర్లు 24 మంది, హెల్పర్లు 143 మందిని ఉద్యోగాల నుంచి తొలగించింది. ఆరు నెలలైన ఆర్థిక సాయం అందకపోవడంతో తాము ఇతరులపై ఆధారపడి జీవించాల్సి వస్తోందని వాపోతున్నారు. కనీసం వృద్ధాప్య పింఛన్ కూడా మంజూరు చేయడం లేదని ఆవేదన చెందుతున్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద ఆర్థికసాయ అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.


అయితిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సీతక్క (ఫైల్)

35 ఏళ్లు సేవలందించా



1989 నుంచి అంగన్‌వాడీ టీచర్‌గా 35 ఏళ్లు సేవలందించిన. 65 ఏళ్లు నిండాయని ఇటీవల ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలగించింది. తమకు బెనిఫిట్స్ కింద రూ.2 లక్షలు, వృద్ధాప్య పింఛన్ మంజూరు చేస్తామని ప్రకటించింది. ఆరు నెలలైనా బెనిఫిట్స్ అందలేదు.
– సీతక్క, అంగన్‌వాడీ రిటైర్డ్ టీచర్

ఎదురుచూపులు తప్పడం లేదు



ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబం గడవడం కష్టంగా మారింది. 44 ఏళ్లు ఆయాగా పని చేసిన. మాకు ఇస్తామన్న రూ.లక్ష నేటికీ ఇవ్వలేదు. కనీసం ఆసరా పింఛన్ ఇచ్చి ఆదుకుంటే మంచిగుండు. ప్రభుత్వం మాపై దయచూపి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందన్న నమ్మకముంది.
– ఎల్లక్క బతికపల్లి, రిటైర్డ్ హెల్పర్

ప్రభుత్వానికి నివేదించాం



ఉద్యోగ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల వివరాలను ప్రభుత్వానికి పంపించాం. వారికి బెనిఫిట్స్ సాయం అందాల్సి ఉంది. నిధులు విడుదల చేయగానే నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ వుతాయి.
– నరేశ్, స్త్రీశిశు సంక్షేమశాఖ జిల్లా అధికారి



కథలాపూర్: కోరుట్ల– వేములవాడ రహదారి కథలాపూర్ మండలకేంద్రం శివారులో మూలమలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. మూలమలుపు ప్రమాదకరంగా ఉండగా.. రోడ్డు పక్కన ఉన్న చెట్లు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించలేని పరిస్థితి నెలకొంది. ప్రమాదాల నివారణకు అధికారులు చొరవచూపి మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
లక్ష్మీకాంత్, ఆర్‌అండ్‌బీ ఏఈ, కథలాపూర్, సెల్ నంబర్: 77025 37843

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

క్లుప్తంగా

అట్రాసిటి కేసుపై విచారణ


విచారిస్తున్న డీఎస్పీ రాములు

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్‌లో అట్రాసిటి కేసుపై గురువారం మెట్‌పల్లి డీఎస్పీ రాములు విచారించారు. ఈ నెల 4న గ్రామంలోని బస్టాండ్ వద్ద గల హోటల్‌లో పీచుల ప్రశాంత్, నేరేళ్ల లక్ష్మీనారాయణ, బోడ రాజశేఖర్, బక్కురి రాజశేఖర్, నూతిపెల్లి దామోదర్ టీ తాగుతుండగా అదే గ్రామానికి చెందిన కాటిపెల్లి లక్ష్మారెడ్డి కులం పేరుతో తీవ్రంగా దుర్భాలాషలాడటంతో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో డీఎస్పీ ఫిర్యాదుదారులతో పాటు ప్రత్యక్ష సాక్షులను విచారించారు. ఎస్సై కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జగిత్యాలటౌన్: సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పుప్పాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఎం 3వ మహాసభలను కోరుట్ల పట్టణంలో ఈనెల 8న నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. నాయకులు గర్వందుల రమేశ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పంపుసెట్లు వాడాలి


రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సారంగాపూర్: పంట పొలాల వద్ద ఏమైనా విద్యుత్ సమస్యలు ఎదురైనా ఫోన్ చేయాలని ఎన్పీడీసీఎల్ ఏడీఈ సింధూర్‌శర్మ, సారంగాపూర్ ఏఈ ప్రవీణ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రేచపల్లిలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పలు అంశాలపై వివరించారు. నాణ్యమైన పంపుసెట్లు, కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

గెలుపోటములు సహజం

పెగడపల్లి: క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా చైల్డ్ మ్యారెజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ స్కూల్‌లో గురువారం నెహ్రూ యువకేంద్రం, శాతావాహన యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌లో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు మెమోంటోలు అందజేశారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు కళ్యాణ్, వాలంటరీ గణేశ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో మోసం

కోరుట్ల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో 66 మోసాలు చేసిందని బీజేపీ నాయకులు ఆరోపించారు. పట్టణంలోని వేంకటేశ్వర ఆలయం వద్ద గురువారం కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. నాయకులు వడ్డెపల్లి శ్రీనివాస్, రాచకొండ యాదగిరిబాబు,సుఖేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై నిరసన

మెట్‌పల్లి: హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆరోపిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక కోదండ రామాలయం నుంచి కోరుట్ల పట్టణం వరకు ర్యాలీ తీశారు. బొడ్ల రమేశ్, దొనికెల నవీన్, వడ్డెపల్లి శ్రీనివాస్, సదాశివ్, విజయ్ తదితరులున్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

జగిత్యాల: సీఎం కప్ పోటీలు పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ చిరంజీవి అన్నారు. గురువారం ఎమ్మార్సీ భవనంలో మాట్లాడారు. జగిత్యాల అర్బన్ మండల స్థాయి పోటీలు ఈనెల 9న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, 10న బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు స్థానిక వివేకానంద స్టేడియంలో జరుగుతాయని తెలిపారు. 12న ఉదయం అథ్లెటిక్స్ పోటీలు ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈనెల 6లోపు ప్రతీ పాఠశాల, కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 9న వివేకానంద స్టేడియంలో హాజరు కావాలని కోరారు. ఎంఈవో భీమయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో రాణించాలి



మల్లాపూర్: యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత యాదవ మహసభ జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేశ్‌యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శిగా బండారి వెంకటేశ్(రేగుంట)కు నియామక పత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దనరేకుల సంతోష్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి వెంకటస్వామియాదవ్, చెరుకు మనోహర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతోనే ఆపరేషన్లు

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: సేవా దృక్పథంతోనే ఆపరేషన్లు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం నియోజకవర్గానికి చెందిన పలువురు పేదలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్స చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని, నేరుగా ఆస్పత్రికి వచ్చి చేయించుకోవాలని పేర్కొన్నారు. ఉచితంగా కంటి అద్దాలు, మందులు సైతం ఇవ్వడం జరుగుతుందన్నారు. డాక్టర్ విజయ్, సుధాకర్, దామోదర్ పాల్గొన్నారు.


ఆపరేషన్లు చేయించుకున్న వారితో ఎమ్మెల్యే

సద్వినియోగం చేసుకోవాలి

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన మతీన్ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా అతడికి రూ.1.50 లక్షల ఎల్వోసీ అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, గోలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభినందన

కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సాయికుమార్ గురువారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సత్కరించారు. నాయకులు సుధాకర్, ఠాగూర్, శరత్‌రావు, మహేశ్, వంశీబాబు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి


నినాదాలు చేస్తున్న నాయకులు

మల్లాపూర్: ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని గురువారం మండల కేంద్రంలో మాదిగ, ఉపకులాల నాయకులు డిమాండ్ చేశారు. వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివెళ్లి తహసీల్దార్ వీర్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్ల బుచ్చయ్య మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణకు మాదిగ, 58 ఉపకులాలు అనుకూలంగా ఉన్నాయని, మాలలు ఇందుకు సహకరించాలని కోరారు. దళితుల్లో సామాజిక న్యాయం జరగాలంటే వర్గీకరణ ఒక్కటే మార్గమన్నారు. దళితులకు వర్తించే రిజర్వేషన్లను ఇప్పటి వరకు ఒక వర్గం మాత్రమే అనుభవించారని, ఎస్సీ వర్గీకరణతో అందరికీ రిజర్వేషన్ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పెంటపర్తి అశోక్, ఎర్ర రమేశ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, లింగంపెల్లి సంజీవ్, బంగారపు దీపక్, జన్నారపు శంకర్, మోతే రమేశ్, చిట్యాల వినోద్, సిద్ద బాలరాజ్, నూతిపెల్లి దామోదర్, నల్ల రాజేశ్వర్, సుద్దాల నాగరాజు, మకిలి కార్తీక్, ఎర్ర రవిదాస్, కొత్తూరి రాజు, కడకుంట్ల కాశీరాం, మకిలి రాకేశ్, జిల్లా రాజన్న, చెప్యాల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తుంగూర్ కస్తూరిబా బాలికల విద్యాలయంలో వివిధ నా న్ టీచింగ్ పోస్టులకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో నాగభూషణం తెలిపారు. ఈ నెల 6 నుంచి 9 వరకు బీర్‌పూర్ ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. అకౌంటెంట్ పో స్టుకు బీకాం కంప్యూటర్స్ లేదా కామర్స్ గ్రా డ్యూట్, సర్టిఫికెట్ కోర్సు బేసిక్స్, కంప్యూటర్ స్కిల్స్ తెలిసి ఉండాలన్నారు. ఏఎన్‌ఎం పోస్టు కు ఇంటర్మీడియేట్, ఏఎన్‌ఎం ట్రైనింగ్ పూర్తి చేసినవారు, అటెండర్, డే వాచ్ ఉమెన్, నైట్ వాచ్ ఉమెన్, హెడ్‌కుక్ పోస్టులకు ఎస్సెస్సీ, అసిస్టెంట్ కుక్, స్వీపర్ కం స్కావెంజర్ పోస్టుకు 7వ తరగతి చదివి ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం.రజిత ఫోన్ నంబర్ 80082 99004, ఎంఈవో నాగభూషణం 94902 22042 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

అటెండర్ పోస్టుకు..

కోరుట్లరూరల్: మండలంలోని కల్లూర్ శివారులో గల కస్తూరిబా గాంధీ విద్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిన అటెండర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో నరేశం తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి పాసై, కోరుట్ల మండలానికి చెంది ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు శుక్రవారం స్టడీ సర్టిఫికెట్స్‌తో పాఠశాల పనివేళలో రావాలని పేర్కొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నిక

మెట్‌పల్లి/కథలాపూర్/పెగడపల్లి/ఇబ్రహీంపట్నం/కోరుట్లరూరల్/కొండగట్టు/రాయికల్/మేడిపల్లి/వెల్గటూర్: యూత్ కాంగ్రెస్ మెట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎన్నికైన పెంట ప్రణయ్‌ను గురువారం పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్‌రావు అభినందించారు. కథలాపూర్ మండలం చింతకుంటకు చెందిన కాశవత్రి వంశీ వేములవాడ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పెగడపల్లి మండల అధ్యక్షునిగా పురుషోత్తం అనిల్‌గౌడ్, కొండ మధుసూదన్‌రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కోరుట్ల నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడిగా కొడిమ్యాల దీపక్‌రాజ్, ఇబ్రహీంపట్నం అధ్యక్షుడిగా నల్లూరి సాగర్, కోరుట్ల అధ్యక్షుడిగా ఇంద్రాల హరీశ్, కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల గంగాధర్, కొడిమ్యాల మండల అధ్యక్షుడిగా గాజుల అజయ్‌గౌడ్, రాయికల్ అధ్యక్షుడిగా ఏలేటి జలేందర్‌రెడ్డి, మేడిపల్లి, భీమారం మండలాల అధ్యక్షుడిగా రవి, ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడిగా పూదరి రమేశ్ ఎన్నికయ్యారు.

క్లుప్తంగా..

ఉద్యోగి కుటుంబానికి ఆర్థికసాయం

కొండగట్టు: నాచుపల్లి జేఎన్టీయూలో ల్యాబ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన కొత్తూరి సురేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సహ ఉద్యోగులు గురువారం రూ.2లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

టిప్పర్ అద్దాలు ధ్వంసం

సారంగాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన ముత్తునూరి అనిల్ గురువారం బీర్‌పూర్ నుంచి టిప్పర్ నడుపుకుంటూ లక్ష్మీదేవిపల్లి వైపు వెళ్తుండగా గణేశ్‌పల్లి శివారుల్లో గుర్తు తెలియని వ్యక్తులు టిప్పర్‌పై రాళ్లు విసరడంతో అద్దాలు ధ్వంసం అయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాం

మెట్‌పల్లి: గురుకులాల్లో సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి మెడిచెల్మెల నాని పేర్కొన్నారు. పట్టణంలోని బీసీ, మైనార్టీ గురుకులాలను గురువారం నాయకులతో కలిసి సందర్శించారు.

ప్రజాపాలనపై కళాజాత

సారంగాపూర్/కొండగట్టు: సారంగాపూర్ మండలంలోని పెంబట్ల, అర్పపల్లి, రేచపల్లి గ్రామాల్లో గురువారం సాంస్కృతిక కళాబృందం సభ్యులు ప్రజాపాలనపై ప్రదర్శన ఇచ్చారు. అలాగే కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో పూజలు నిర్వహించారు. వేద పాఠశాల విద్యార్థులు హనుమాన్ చాలీసా, విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు.

ఇసుక లారీ పట్టివేత

మెట్‌పల్లి: మేడిపల్లి మండలం దమ్మన్నపేట నుంచి నిజామాబాద్‌కు అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని గురువారం పట్టణ శివారులో పట్టుకున్నట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. లారీని స్టేషన్‌కు తరలించి యజమాని రజినీకాంత్‌రెడ్డి, డ్రైవర్ కృష్ణపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

రోల్ మోడల్‌గా పనిచేయాలి

- విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాలటౌన్: జగిత్యాల యువజన కాంగ్రెస్ రాష్ట్రానికే రోల్‌మోడల్‌గా ప్రజల పక్షాన పనిచేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సూచించారు. కొత్తగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ ప్రతినిధుల అభినందన సభను గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో నిర్వహించారు. యువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకపాత్ర పోషించాలని కోరారు. అలాగే ఎన్‌ఎస్‌యూఐ నాయకుడు చెట్టే భార్గవ్ రూపొందించిన జాయిన్ ఎన్‌ఎస్‌యూఐ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


యూత్ నాయకులను అభినందిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తదితరులు

సైనికుల్లా పనిచేయాలి

రాయికల్: పార్టీ పటిష్టతకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు. నూతనంగా నియమితులైన రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జలేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులను గురువారం అభినందించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణానికి చెందిన బోడుగం జలపతిరెడ్డి గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పరామర్శించారు.

ఎమ్మెల్యే అభినందన

జగిత్యాలటౌన్: యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సాయికుమార్ గురువారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సాయికుమార్‌ను ఎమ్మెల్యే అభినందించారు. చెట్‌పల్లి సుధాకర్, ప్రభాత్‌సింగ్, శరత్‌రావు, రంగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి గుండెకాయ యూత్ కాంగ్రెస్

ధర్మపురి: గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అహర్నిషలు కృషి చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీకి గుండెకాయలాంటి వారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. నూతనంగా నియమితులైన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విప్ మాట్లాడుతూ, కష్టకాలంలో పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు ఎంతగానే కృషి చేశారని వారికి కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. కొత్తగా నియమితులైన అధ్యక్షులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని సూచించారు. ధర్మపురి మండల యూత్ అధ్యక్షుడిగా అజయ్, ఉపాధ్యక్షులుగా రాందేనీ మొగిలి, పాల గణేశ్, బుగ్గారం అధ్యక్షుడిగా అంజిత్, గొల్లపెల్లికి గౌతమ్, పెగడపెల్లికి అనిల్, ధర్మారం అధ్యక్షుడిగా తిరుపతి ఎన్నికయ్యారు.

నూతన కార్యవర్గం

ఎల్లాపి ఉద్యోగుల, పెన్షనర్ల..


అశోక్‌రావును సత్కరిస్తున్న నాయకులు

జగిత్యాల: ఎల్లాపి ఉద్యోగుల, విశ్రాంతి ఉద్యోగుల జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా పూసల అశోక్‌రావు, అధ్యక్షుడు వెల్మల ప్రకాశ్‌రావు, కార్యదర్శి రాజు, అసోసియేట్ అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షులు ప్రసాద్‌రావు, నర్సింగరావు, చంద కిషన్‌రావు, కోశాధికారి నాయిని సంజీవరావు, ఆర్గనైజేషన్ కార్యదర్శి తుల సంజీవరావు, సంయుక్త కార్యదర్శి నర్సింగరావు, రవీందర్‌రావు, రామారావు, జితేందర్‌రావును ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా పృథ్వీధర్‌రావు, మోహన్‌రావు వ్యవహరించారు.

టీఎస్‌యూటీఎఫ్..


ప్రభాకర్


శ్రీనివాస్

జగిత్యాలరూరల్: టీఎస్‌యూటీఎఫ్ జగిత్యాల రూరల్ మండల కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరునగిరి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కొండ గణేశ్, ఉపాధ్యక్షురాలు పిట్టల సుగుణ, ప్రధాన కార్యదర్శి ఒజ్జ శ్రీనివాస్, కోశాధికారి మొఖ్తరోద్దీన్, కార్యదర్శి బట్టు తిరుపతి, పాత తేజస్విని, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా శారదను ఎన్నుకున్నారు.

నేల ఆరోగ్యాన్ని కాపాడాలి


మల్లాపూర్: నేల సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న ఏవో లావణ్య

ఇబ్రహీంపట్నం: రైతులు పంటలు సాగు చేసేటప్పుడు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని ఇబ్రహీంపట్నం ఏవో రాజుకుమార్ అన్నారు. గురువారం గోధూర్, ఇబ్రహీంపట్నం, వర్షకొండ, వేములకుర్తి రైతు వేదికల్లో నేల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఏఈవోలు వినోద్, సాగర్, రవళిక, వినీత పాల్గొన్నారు.

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం చౌలమద్ది, వెల్లుల, జగ్గాసాగర్, బండలింగాపూర్, మెట్లచిట్టాపూర్ రైతువేదికల్లో మండల వ్యవసాయాధికారి దీపిక నేల యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై వివరించారు. ఏఈవోలు నరేశ్, మనోజ్ఞ, మమత, భూమేశ్వర్, రాజు పాల్గొన్నారు.


సారంగాపూర్: అధిక రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకంతో నేల తల్లి తల్లడిల్లుతోందని సారంగాపూర్, బీర్‌పూర్ మండల వ్యవసాయాధికారులు ప్రదీప్‌రెడ్డి, రాజ్‌కుమార్ పేర్కొన్నారు. నేల సారం కాపాడడంపై ఆయా మండలాల్లోని రైతులు, వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పించారు. ఏఈవోలు వెంకటేశ్, ఆంజనేయులు, వినోద్, శిరీష, ఏఎంసీ డైరెక్టర్లు జోగిరెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

మల్యాల: మండలంలోని మల్యాల, మనాల, తాటిపల్లి, నూకపల్లిలో రైతులతో మండల వ్యవసాయాధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి కె.చంద్రదీపక్ భూసారం ప్రాముఖ్యతను వివరించారు. ఏఈవోలు మంజు, కారుణ్యకుమార్, కె.శ్రీనివాస్, ఇ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మల్లాపూర్: మండల కేంద్రంలోని రైతువేదికలో మండల వ్యవసాయ అధికారి లావణ్య నేల ప్రాముఖ్యత, యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఏఈవోలు గజానంద్, వైష్ణవి పాల్గొన్నారు.

ధర్మపురి: ధర్మపురితో పాటు మండలంలోని రాజారం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సింధూజ నేల స్వభావం గురించి రైతులకు వివరించారు. ఏఈవోలు అజయ్‌కుమార్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఏడాది పాలనలో చేసింది శూన్యం


మాట్లాడుతున్న అంజయ్య

ధర్మపురి: కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో చేసింది శూన్యమని బీజేపీ ధర్మపురి అసెంబ్లీ ఇన్‌చార్జి కన్నం అంజయ్య అన్నారు. కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై గురువారం ధర్మపురిలోని గాంధీ కూడలి వద్ద బీజేపీ చార్జ్‌షీట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ పాలనతో బడగు, బలహీన వర్గాలకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. గతంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లను నమ్మి ఓట్లేసి ప్రజలు మోసపోయారని, రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ధర్మపురిని అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నాయకులు కొమ్ము రాంబాబు, పిల్లి శ్రీనివాస్, సత్యం తదితరులున్నారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం

కోరుట్ల: పట్టణంలోని అయ్యప్ప ఆలయానికి దాతలు గురువారం విరాళాలు అందజేశారు. ఆరట్టు ఉత్సవానికి గుండేటి నాగరాజు–రాధ దంపతులు రూ.25,116, ఆలయ అభివృద్ధి పనులకు ఆడెపు శంకర్–భారత రూ.51,116, గట్ల ఆనంద్–భాగ్యలక్ష్మి రూ.21,116, ఇట్యాల శంకర్–విజయలక్ష్మి రూ.11,116, వనపర్తి చంద్రం–రమ్య దంపతులు రూ.10,116 విరాళాలు అందజేశారు.

సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి

జగిత్యాల: సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సోషల్ కౌన్సిలర్ గౌతమి అన్నారు. గురువారం పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళలకు అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్ జాగ్రత్తగా వాడాలని, లింక్‌లు ఓపెన్ చేయవద్దన్నారు. అలాగే సఖీ సేవల గురించి వివరించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వరూప, టీచర్లు స్వప్న, మహిళ సాధికారత జెండర్ స్పెషలిస్ట్ స్వప్న పాల్గొన్నారు.